
కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ భవనంలో ధరఖాస్తులను తీసుకుంటున్న దృశ్యం


గాజులరామారం డివిజన్‌లో పర్యటించిన జోనల్ కమిషనర్ మమత


దరఖాస్తులు స్వీకరిస్తున్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంతరెడ్డి

ప్రజాపాలనకు విశేష స్పందన

దరఖాస్తులు స్వీకరించి రసీదులు అందజేసిన అధికారులు


గాయత్రినగర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తులు తీసుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద్, చిత్రంలో ఉపకమిషనర్ నాగమణి

కుత్బుల్లాపూర్: ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మొదటిరోజు గందరగోళంగా మారింది. సరిపడా దరఖాస్తులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఆయా సెంటర్లకు వచ్చి తిరిగి వెళ్లిపోవడం కనిపించింది. మరికొన్ని ప్రాంతాల్లో జిరాక్స్ దుకాణాల వద్ద జనం ఎగబడ్డారు. సందిట్లో... సడే మియా..!! అన్నట్లుగా ఒక రూపాయికి తీయాల్సిన జిరాక్స్‌ను రూ.20కు విక్రయించారు.

◆ అంతకుముందు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ పరిధిలో 32 సెంటర్ల వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జీడిమెట్ల డివిజన్ గాయత్రీనగర్ వార్డు ఆఫీస్ వద్ద ఎమ్మెల్యే వివేకానంద దరఖాస్తులు తీసుకుని ప్రారంభించారు. ఇదే డివిజన్‌లో కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్ కార్యాలయంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

◆ డివిజన్ల వారీగా కార్పొరేటర్లు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత పలు ప్రాంతాల్లో పర్యటించి ఉపకమిషనర్లు మల్లయ్య, నాగమణి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

◆ అత్యధిక శాతం జనం ఆయా సెంటర్ల వద్దకు వచ్చి దరఖాస్తుతో పాటు ఏమేమి జత చేయాలి అన్న విషయంపై అధికారులను అడుగుతూ కనిపించారు. ఉదయం నుంచి మందకోడిగా కొనసాగిన ప్రజల రద్దీ సాయంత్రం వరకు కిక్కిరిసిపోయింది. అధికారులు సిబ్బంది దరఖాస్తులను తీసుకొని రశీదులు అందజేసి వారి వివరాలను రాసుకుని పంపించారు.

మొదటిరోజు 17,922 దరఖాస్తుల స్వీకరణ

కుత్బుల్లాపూర్: ప్రజాపాలనలో భాగంగా మొదటి రోజు గురువారం గాజులరామారం, కుత్బుల్లపూర్ జంట సర్కిళ్ల పరిధిలో 21,770 దరఖాస్తులు జారీ చేశారు. ఆరు పథకాలకు సంబంధించి 17,922 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు ఉపకమిషనర్లు మల్లయ్య, నాగమణిలు పేర్కొన్నారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లల్లో 11,334 దరఖాస్తులు జారీ చేయగా 10,436 మంది నింపిన దరఖాస్తులు అందించారన్నారు. అదే విధంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో నాలుగు డివిజన్లలో 9,781 దరఖాస్తులు జారీ చేయగా 8,141 మంది పథకాలను నమోదు చేసుకున్నారని ఉపకమిషనర్లు తెలిపారు. దరఖాస్తులను నింపే విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే ఆయా కేంద్రాల్లోని సిబ్బంది సహకరిస్తారని పేర్కొన్నారు.


దుర్గా ఎస్టేట్స్ కమిటీ హాలు వద్ద ధరఖాస్తులను నింపేందుకు ప్రజలకు సహకరిస్తున్న స్థానికులు


జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రారెడ్డికి దరఖాస్తులు అందజేస్తున్న జనం


కొంపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి


సూరారంలో జిరాక్స్ సెంటర్ వద్ద జనం రద్దీ


క్యూ లైన్‌లోనే దరఖాస్తులు నింపుతూ..


వివరాలు తెలుసుకుంటున్న సూరారం సీఐ వెంకటేశ్వరరావు


సూరారం డివిజన్ శివాలయనగర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తూ..


ధరఖాస్తుదారులకు మైక్‌లో సూచనలిస్తున్న పోలీసులు

నేడు ఈ ప్రాంతాల్లో దరఖాస్తుల స్వీకరణ

రంగారెడ్డినగర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఆయా ప్రాంతాల్లోని వార్డు కార్యాలయాల్లో అందుబాటులో ఉంచిన కేంద్రాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి ఆరు గ్యారంటీల లబ్ధి పొందేందుకు దరఖాస్తులు అందజేస్తున్నారు. సంబంధిత నోడల్ అధికారులు, టీమ్ లీడర్లు కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణను పర్యవేక్షిస్తున్నారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో..

రంగారెడ్డినగర్ డివిజన్..

◆ గాంధీనగర్ కమిటీహాల్‌లో గాంధీనగర్, గురుమూర్తినగర్ కమిటీహాల్‌లో గురుమూర్తి నగర్, ఆదర్శనగర్ కమిటీహాల్‌లో ఇందిర గాంధీనగర్, రంగారెడ్డినగర్ సెయింట్ ఇషాక్ స్కూల్‌లో రంగారెడ్డినగర్.

సుభాష్‌నగర్ డివిజన్..

◆ సుభాష్‌నగర్ వార్డు కార్యాలయంలో సుభాష్‌నగర్ ఫేజ్-2, ఎస్ఆర్ నాయక్ నగర్ కమిటీ హాల్‌లో మజీద్ బస్తీ, అపురూపా కాలనీ కమిటీహాల్‌లో రామిరెడ్డినగర్, సూరారం లూయిస్ బ్రెయిలీ భవనంలో రాజీవ్‌గృహకల్ప.

కుత్బుల్లాపూర్ డివిజన్..

◆ పద్మనగర్ ఫేజ్-2 కమిటీహాల్ పద్మానగర్ ఫేజ్-1, మాణిక్యనగర్ కమిటీహాల్‌లో మాణిక్యనగర్, వాణినగర్ వినాయక మండపంలో దత్తాత్రేయనగర్, కల్పన సొసైటీ హాల్‌లో కల్పన సొసైటీ.

జీడిమెట డివిజన్..

◆ ప్రసూననగర్ కమిటీహాల్‌లో రాఘవేంద్ర కాలనీ, దుర్గా ఎస్టేట్స్ కమిటీహాల్‌లో వెన్నెల గడ్డ, కుత్బుల్లాపూర్ గ్రామం సీనియర్ సిటిజన్స్ భవనంలో జయరామ్‌నగర్, గాయత్రినగర్ వార్డు కార్యాలయంలో అంగడిపేట్.

గాజులరామారం సర్కిల్ పరిధిలో..

గాజులరామారం డివిజన్..

◆ గాజులరామారం వార్డు కార్యాలయంలో కైలాష్ హిల్స్, ఉషోదయ కాలనీ కమిటీహాల్‌లో గాజులరామారం చౌరస్తా ప్రాంతం, దేవేందర్‌నగర్ కమిటీహాల్‌లో దేవేందర్‌నగర్, సుభాష్‌చంద్రబోస్ కమిటీహాల్‌లో సుభాష్‌చంద్రబోస్‌నగర్.

జగద్గిరిగుట్ట డివిజన్..

◆ జగద్గిరిగుట్ట వార్డు కార్యాలయంలో షిర్డీ హిల్స్, దేవమ్మబస్తీ గణేష్ మండపంలో దేవమ్మబస్తీ, మగ్దూమ్‌నగర్ సాయిబాబా కల్యాణ మండపంలో మైసమ్మనగర్ బ్లాక్-ఏ, జగద్గిరి నగర్ కమిటీహాల్‌లో సోమయ్యనగర్.

చింతల్ డివిజన్..

◆ చింతల్ వార్డు కార్యాలయంలో భగత్‌సింగ్‌నగర్, ఎన్ఎల్‌బీనగర్ కమిటీహాల్‌లో ఎన్ఎల్‌బీ నగర్, శ్రీనివాసనగర్ కమిటీహాల్‌లో శ్రీనివాస్‌నగర్, చింతల్ కాశీనాథ్ కల్యాణ మండపంలో చంద్రానగర్.

సూరారం డివిజన్..

◆ నెహ్రూనగర్ వార్డు కార్యాలయంలో నెహ్రూనగర్, రాజీవ్‌గాంధీనగర్ కమిటీహాల్‌లో రాజీవ్‌గాంధీనగర్, సూరారం అంబేద్కర్ భవన్‌లో వెంకట్రామ్‌నగర్, సంజయ్‌గాంధీనగర్ కమిటీహాల్‌లో సంజయ్‌గాంధీనగర్.

బీపీఎస్‌సీలో 'మనూ' విద్యార్థుల ప్రతిభ

రాయదుర్గం: బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(బీపీఎస్‌సీ) టీచర్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్ (టీఆర్ఈ)లో మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ విద్యార్థులు సత్తా చాటారని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ డీన్ ప్రొఫెసర్ ఎం వనజ తెలిపారు. ఒకేసారి ఈ విభాగానికి చెందిన 180 మందికిపైగా విద్యార్థులు పీహెచ్‌డీ, ఉర్దూ, గణితం, సైన్స్, సోషల్ స్టడీస్, లాంగ్వేజెస్ వంటి సబ్జెక్టులలో టీచింగ్ పోస్టులకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్: మల్లంపేట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు రెయిన్‌బోకాలనీలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని బాచుపల్లి ఏఈ శాంతకుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు జెండాలు ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర కార్మిక విభాగం నేత చింతల నాగరాజు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ డీసీపీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్, కొంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు.

– కుత్బుల్లాపూర్


ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్మిక నేత చింతల నాగరాజు


నిజాంపేటలో జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్


ర్యాలీ నిర్వహిస్తున్న ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య


జెండాను ఆవిష్కరిస్తున్న కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్

పార్టీ ఆదేశిస్తే మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీ చేస్తా

బీజేపీ అధిష్టానానికి కూన శ్రీశైలంగౌడ్ అభ్యర్థన


కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో కలిసి సభలో పాల్గొన్న కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: రంగారెడ్డి జిల్లా కొంగరకలన్‌లోని శ్లోకా కన్వెన్షన్ హాల్‌లో గురువారం బీజేపీ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ స్వాగతం పలికారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో పార్టీ పటిష్టత కోసం శాయశక్తులా పనిచేస్తానన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తప్పకుండా ఎంపీగా పోటీ చేస్తానని జాతీయ నాయకులు దృష్టికి తీసుకువెళ్లినట్లు శ్రీశైలంగౌడ్ తెలిపారు. తన ప్రతిపాదనపై జాతీయ నాయకులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తప్పకుండా బీజేపీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

లైన్‌మెన్‌పై విచారణకు ఆదేశం

సాక్షి ఎఫెక్ట్..

కుత్బుల్లాపూర్: ప్యానల్ బోర్డు లేకుండా 8 మీటర్లు మంజూరు చేసిన విషయంపై 'సాక్షి'లో ప్రచురితమైన 'ఒకే నిర్మాణానికి రెండు త్రీఫేజ్.. ఆరు సింగిల్ ఫేజ్ విద్యుత్ మీటర్లు' అనే కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. మేడ్చల్ డీఈ శ్రీనాథ్ రెడ్డి సదరు లైన్‌మెన్ కిరణ్‌కుమార్‌రెడ్డి వ్యవహార శైలిపై ఆరా తీసి పూర్తి వివరాలు అందజేయాలన్నారు. అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లపై విచారణ చేపట్టాలని కుత్బుల్లాపూర్ ఏడీఈ సత్యనారాయణను ఆదేశించారు. సుభాష్‌నగర్ పైపులైన్ రోడ్డులో అక్రమంగా ఏర్పాటు అయిన కమర్షియల్ షెటర్స్‌కు లైన్‌మెన్ రెండు త్రీఫేజ్, ఆరు సింగిల్ ఫేజ్ మీటర్లు ఏర్పాటు చేసి విద్యుత్ ఆదాయానికి గండి కొట్టారు.

◆ ఏడేళ్లుగా ఇదే ప్రాంతంలో లైన్‌మెన్‌గా ఉంటూ వస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి కొత్తగా వచ్చే అధికారుల అండదండలతో రెచ్చిపోతున్నాడని విమర్శ ఉంది. మూడు సంవత్సరాల తర్వాత బదిలీ కావాల్సిన లైన్‌మెన్ ఇక్కడే తిష్ట వేసి అక్రమాలకు తెరలేపుతున్నాడు. ఎటువంటి పర్మిషన్ లేకుండా ప్యానల్ బోర్డు ఏర్పాటు చేయకుండానే 8 మీటర్లు మంజూరు చేసిన విషయంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి సదరు లైన్‌మెన్‌పై చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాల్సిందే. నిబంధన ప్రకారం ప్యానల్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ఏఈ, ఏడీఈ, డీఈలు పరిశీలించిన తర్వాత మీటర్లు మంజూరు చేస్తారు. కానీ ఇక్కడ ఇవేమీ పాటించకుండానే మీటర్లు మంజూరు కావడం వెనుక ఉన్నత అధికారుల పాత్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

డ్రైవర్, కండక్టర్‌తో దురుసు ప్రవర్తన

ఏడుగురిపై కేసు నమోదు

దుండిగల్: ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో దురుసుగా ప్రవర్తించి అతనితో పాటు కండక్టర్‌పై దాడి చేసిన ఏడుగురిపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట మగ్దూంనగర్‌కు చెందిన కోనపురం మల్లికార్జున్ జీడిమెట్ల డిపోలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా బస్సులో ప్రయాణికులతో బుధవారం రాత్రి గండిమైసమ్మ నుంచి సూరారం వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో బహదూర్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఓ వాహనం బస్సుకు అడ్డంగా పెట్టారు. బస్సును పక్కకు తీయమని డ్రైవర్ చెప్పగా బస్సులోకి ఎక్కి మల్లికార్జున్, కండక్టర్ లక్ష్మయ్యలతో దురుసుగా ప్రవర్తించి వారిపై దాడికి పాల్పడ్డారు. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దాడి చేసిన వారిలో హిజ్రాలు ఉన్నట్లు సమాచారం.

మహిళలకు ఉచిత బస్సు.. విద్యార్థులకు ఇబ్బందులు


డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

కుత్బుల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నాగేశ్ అన్నారు. ఈ మేరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్ మాట్లాడుతూ... ఉచిత ప్రయాణం వల్ల బస్సులు రద్దీగా మారుతున్నాయని అన్నారు. దీంతో విద్యార్థులు సమయానికి విద్యాసంస్థలకు చేరుకోవడం లేదన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పృథ్వీ, లోహిత్, సూరజ్ తదితరులు ఉన్నారు.

ఆదర్శ నియోజకవర్గమే లక్ష్యంగా పని చేస్తున్నాం


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా పని చేస్తున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. గురువారం శంభీపూర్‌లోని కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజలు ఆయన్ని కలిసి స్థానికంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ పనులు పూర్తి చేయడం జరిగిందని, మున్ముందు సైతం అన్ని ప్రాంతాల్లో వసతులు మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు.

ఇబ్బందులు సృష్టించేలా అభివృద్ధి పనులు ఉండొద్దు


గాంధీనగర్ రోడ్ నం.7లో అసంపూర్తి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

రంగారెడ్డినగర్: ప్రజలకు ఇబ్బందులు సృష్టించేలా అభివృద్ధి పనులు ఉండొద్దని రంగారెడ్డినగర్ కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ అన్నారు. గాంధీనగర్‌లో ఇటీవల పలు గల్లీల్లో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేయగా సంబంధిత కాంట్రాక్టర్ మట్టిని పూడ్చకుండా వదిలేయడంతో భారీ గుంతలతో జనం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'సాక్షి'లో ప్రచురితమైన 'అసంపూర్తి పనులు - ప్రాణాలకు ముప్పు' కథనానికి కార్పొరేటర్ స్పందించారు.

◆ గురువారం గాంధీనగర్‌లోని రోడ్ నంబర్: 3, 7, 11 గల్లీలను సందర్శించిన విజయశేఖర్‌గౌడ్ గుంతలను పూడ్చకుండా వదిలేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంటన స్థానిక నాయకులు జల్దా లక్ష్మీనాథ్, అబ్దుల్ ఖాదర్ తదితరులు ఉన్నారు.

మల్లారెడ్డి కళాశాలలో టీఆర్ఓఏకేఏ ప్రారంభం


టీఆర్ఓఏకేఏ-2023 పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ వీఎస్‌కేరెడ్డి, శ్రీనివాస్‌రావు

సుభాష్‌నగర్: మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం ఏబీఏ విభాగం ఆధ్వర్యంలో ‘టీఆర్ఓఏకేఏ-2023’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ డాక్టర్ వీఎస్‌కే రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు, డీన్ డాక్టర్ వేణుగోపాల్‌రావులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎంబీఏ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు బిజినెస్ క్విజ్, ఫోరియో, బెస్ట్ బిజినెస్ మోడల్, విర్చువల్ ట్రేడింగ్, ఇమాజినేషన్ బిల్డింగ్, కమ్యూనికేషన్ పిరమిడ్, స్లాక్ వాక్, బెలూన్ బ్లాస్ట్, మూవింగ్ కబోర్డ్స్, బాక్స్ క్రికెట్, ట్రాఫిక్ జామ్, క్రేజీ పిక్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేశ్వర్‌రెడ్డి, ఎంబీఏ హెచ్‌ఓడీ డాక్టర్ నవీన్‌కుమార్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్ పాఠశాల పోటీలు



కుత్బుల్లాపూర్: విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు పోటీలను నిర్వహిస్తున్నామని టీవీఆర్ విద్యాసంస్థల చైర్మన్ టీవీఆర్ కోటిరెడ్డి అన్నారు. చింతల్ వెంకటేశ్వరనగర్‌లోని టీపీఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో అంతర్ పాఠశాల పోటీలను నిర్వహించారు. అందులో సూరారం బచ్పన్, టీవీఆర్ మోడల్ హైస్కూల్, గీతాంజలి పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు కోటిరెడ్డి బహుమతులను అందజేశారు.

గుర్తు తెలియని మహిళ మృతి



దుండిగల్: రోడ్డు దాటుతున్న ఓ మహిళను లారీ ఢీకొట్టడంతో మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గండిమైసమ్మ చౌరస్తాలో గురువారం మధ్యాహ్నం ఓ గుర్తు తెలియని మహిళ(50) రోడ్డు దాటుతుంది. ఈ క్రమంలో బహదూర్‌పల్లి నుంచి దుండిగల్ వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు 108 అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలు భిక్షాటన చేస్తుంటుందని, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.